



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 14, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## అంతా ఒకేసారి చేయాలంటే వ్యవస్థ దెబ్బతింటుంది



**ఓ పక్క రాష్ట్రాన్ని సర్దుకుంటూ మరోపక్క ప్రతి హామీనీ అమలుచేస్తున్నా**

**తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోంది**

**కిషన్‌రెడ్డి రాష్ట్రం కోసం మాట్లాడరు.. బండి సంజయ్ ఒక నిస్సహాయ మంత్రి**

**హిందీని బలవంతంగా రుద్దడం సరికాదు**

**అసెంబ్లీ చర్చలో కూడా కేసీఆర్ పాల్గొనాలి కదా?**

**ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో : సీఎం రేవంత్**

న్యూఢిల్లీ: పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని తుప్పు పట్టించిందని, దానిని వదిలించే పనిలో తామున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పట్టిన తుప్పును ఒకేసారి వదిలించాలంటే వ్యవస్థ దెబ్బతింటుందని, అందుకే నెమ్మది నెమ్మదిగా వదిలిస్తూ అభివృద్ధి దిశగా ముందుకుసాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని, నిధుల సాధనలో ఇద్దరు కేంద్ర మంత్రులూ ఏమాత్రం పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురువారం విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ వచ్చిన రేవంత్ కొద్దిసేపు మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'ఏ ముఖ్యమంత్రికైనా అధికారం చేపట్టిన తర్వాత అన్నీ సర్దుకోవడానికి రెండేళ్లు సమయం పడుతుంది. వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు ఇలా ఎవరి పాలనైనా చూడండి.. గత పాలకులు పరిపాలించిన దానిని చక్కదిద్దడానికే రెండేళ్లు సమయం పట్టింది. ఓ పక్క రాష్ట్రాన్ని సర్దుకుంటూ మరోపక్క ప్రతీ హామీని అమలుచేస్తూ ముందుకెళ్తున్నా'అని చెప్పారు.

**కేంద్ర మంత్రి అయినందునే కిషన్‌రెడ్డి టార్గెట్**

'కేంద్ర మంత్రివర్గంలో పనిచేసే వాళ్లు ఎవరైనా సొంత రాష్ట్రాల సమస్యలను లేవనెత్తుతారు. ఆయా రాష్ట్రాలకు అండగా నిలుస్తారు. నిర్మలా సీతారామన్ అలాగే చెన్నై మెట్రోను సాకారం చేశారు. కానీ, మన కిషన్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన అంశాలేవీ పట్టించుకోరు. నేను ముఖ్యమంత్రిని కాబట్టే కదా? అందరూ నన్ను టార్గెట్ చేస్తోంది. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి కాబట్టే ఆయనను టార్గెట్ చేస్తున్నాం. రాష్ట్రానికి ఏం తెచ్చారని అడిగితే తప్పేంటి? మూసీ, ట్రిపుల్ ఆర్, మెట్రో ఇలా ఎన్నో ప్రాజెక్టుల విషయంలో కేంద్రంతో ఆయన ఏమైనా మాట్లాడారా? ఆయన కేంద్రంతో మాట్లాడి అనుమతులు తెప్పిస్తే పనులు మొదలుపెట్టొచ్చు. కిషన్‌రెడ్డి రాష్ట్రం కోసం

(మిగతా 2వ పేజీలో)

## దుమారం రేపిన జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు

**స్పీకర్‌ను ఉద్దేశించి 'ఈ సభ నీ సొంతం కాదు..' అన్న బీఆర్ఎస్ సభ్యుడు**

**'మీరు పెద్ద మనిషిగా మాత్రమే ఆడ కూర్చున్నరు' అంటూ వ్యాఖ్య**

**మాజీ మంత్రి వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరం**

**జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పు ఏముందన్న బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు**

**గందరగోళం నడుమ సభ వాయిదా.. సుమారు 3 గంటలపాటు ప్రతిష్టంభన**

**జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌కు డిప్యూటీ సీఎం, మంత్రుల డిమాండ్..**

**సమావేశాలు ముగిసేవరకు సస్పెండ్ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి గురువారం శాసనసభలో స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 'ఈ సభ నీ సొంతం కాదు..' అని ఆయన అనడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాలు, అరుపులతో సభ దద్దరిల్లింది. దళిత స్పీకర్‌ను అవమానించిన, ఏక వచనంతో సంబోధించిన జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్‌రెడ్డిని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు సస్పెండ్ చేశారు.

**అందరికీ సమాన హక్కులు: జగదీశ్‌రెడ్డి**

ఉదయం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్‌రెడ్డి.. స్పీకర్‌ను ఉద్దేశించి 'ఈ సభ మనందరిది. మనందరికీ సమాన హక్కులున్నాయి. మనందరి తరఫున మీరు

(మిగతా 2వ పేజీలో)



## టన్నెల్‌లో రోబో రెస్క్యూకు రూ. 4కోట్లు

**ఆ 40 మీటర్లు అత్యంత ప్రమాదకరం**

**అందుకే రోబోల వినియోగం : మంత్రి ఉత్తమ్**



## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం!


## డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది

డీఎంకే సమావేశానికి హాజరై తెలంగాణ వాదన వినిపిస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

డీఎంకే ప్రతినిధి బృందంతో సమావేశం



హైదరాబాద్: కొత్తగా నిర్వహించబోయే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) చేపడితే దక్షిణాది రాష్ట్రా లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనుకోవడం దారుణమని విమర్శించారు. ఈ అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి హాజరై బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదనను వినిపిస్తామని తెలిపారు. తమిళ నాడు పురపాలక శాఖ మంత్రి కె.ఎన్.నెహ్రూ, రాజ్యసభ ఎంపీ ఎన్.ఆర్.ఎలాంగో బృందంతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ గురువారం సాయంత్రం సమావేశమయ్యా రు. డీలిమిటేషన్‌కు వ్య తిరేకంగా నిర్వహిస్తున్న సమావేశానికి రావాల్సిందిగా డీఎంకే బృందం బీఆర్ఎస్ పార్టీకి ఆహ్వానం అందజేసింది.



## నాకు మంత్రి పదవి వస్తే వారికే లాభం

**::: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

## శనివారం నుంచి ఒంటిపూట బడులు

**::: పాఠశాల విద్యాశాఖ**





## అవసరమైతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతాం: హరీష్‌రావు

# ఘనంగా బడంగ్ పేట లార్డ్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




## కన్నుల పండుగగా జరిగిన రిథమ్ 2025

### ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన










బాలాపూర్, వార్త మిర్రర్ : లార్డ్స్ బడంగ్పేట్ వినాయక హిల్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన స్కూల్ వార్షికోత్సవ వేడుకలు రిథమ్ 2025 ఘనంగా నిర్వహించారు. లార్డ్స్ విద్యా సంస్థలు ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లార్డ్స్ యాజమాన్యం, చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి , లార్డ్స్ డైరెక్టర్ శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ సీ ఈ ఆర్ టీ మెంబర్, సైకాలజిస్ట్ సిహెచ్ శేషు హాజరయ్యారు . ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలను పెంచే విధానం గూర్చి తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. పిల్లలు చెప్పిన మాటలు వినకుండా నిజ, నిజాలు తెలుసుకొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మమేకమై పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని వారు కోరారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ సుధాకర్ బండారి మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టికారంతో కూడిన ఆహారంతో పాటు వారిని ఎల్లవేళలా కనిపెడుతూ మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉంచేలా చూడాలని సూచించారు. లార్డ్స్ చైర్మన్ శ్రీ సిద్ధల బీరప్ప గారు మాట్లాడుతూ స్కూల్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే 300 మంది విద్యార్థులకు పై అడ్మిషన్స్ అయ్యాయని, లార్డ్స్ స్కూల్ ఎంచుకున్నందుకు అందరి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ విద్యాసంస్థల ప్రారంభం 300 మంది విద్యార్థులతో మొదలై నేడు పది బ్రాంచ్ లకు విస్తరించి పదివేల మంది మధ్యతరగతి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతోషించారు. ఈ విజయానికి కారణమైన అన్ని బ్రాంచీల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలల్లో ఉన్నతమైన విద్యతోపాటు మంచి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు, కరాటే,కాలిగ్రఫీ వంటి శిక్షణలు కూడా పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. లార్డ్స్ డైరెక్టర్ శ్రీమతి సిద్దాల శ్రీలత గారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి నడవడి నేటి కాలంలో పోటీ పడే తత్వం పెంపొందించడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారు ఇందుకు తల్లిదండ్రుల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అయోధ్య చారి గారు మాట్లాడుతూ మధ్యతరగతి పిల్లలకు మంచి విద్యతోపాటు అన్ని రంగాలలో ఎదిగేలా తీర్చిదిద్దుతున్న లార్డ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి, ఎక్స్ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ దీపికా శేఖర్ రెడ్డి గారు, జనరల్ సెక్రెటరీ ఫేస్ వన్ శ్రీ యాదగిరి గౌడ్ గారు, బిజెపి ఆర్ ఆర్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ శివారెడ్డి గారు, లార్డ్స్ వెల్విషర్ శ్రీ పురుషోత్తం రెడ్డి గారు,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ బి. సతీష్ కుమార్ గారు, వినాయక హిల్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి జ్యోతిర్మయి గారు , అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్, ఇన్చార్జెస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిల్లలు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వినూత్న కార్యక్రమాన్ని వీక్షించి పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

### తాజా మాజీ కార్పొరేటర్ అనిల్ యాదవ్ ను అభినందించిన మాజీ డిప్యూటీ మేయర్

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తానన్న లార్డ్ బీరప్ప

### పదవ తరగతి పరీక్షల్లో తొలి మూడు స్థానాలో నిలిచిన వారికి ఆర్థిక సహాయం చేస్తామన్న రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి





బాలాపూర్, వార్త మిర్రర్ : పదవ తరగతి పరీక్షలకు సిద్దమౌతున్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్గుడా చల్లా లింగారెడ్డి ఉన్నత పాఠశాలలో ప్రస్తుత పదవ తర గతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తాజా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ తన స్వంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్ కావలసిన స్టేషనరిని సుమారు 250 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి , తాజా మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదారి సురేఖ రమేష్ , సిద్దాల పద్మా అంజయ్య , లయన్స్ క్లబ్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి , మీర్ పేట్ మున్సిపల్ నాయకులు జెటావత్ శ్రీనివాస్ నాయక్ , దయానంద్ ముదిరాజ్ , పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , బలరామ్ , సాలయ్య, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం ఎంతో హర్షించ దగ్గ విషయమని అన్నారు. తాజా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ను అభినందించారు. అదేవిధంగా శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ చైర్మన్ సిద్ధాల లార్డ్స్ బీరప్ప , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాప్ టెన్ విద్యార్థులకు ఉచితంగా కళాశాల విద్యాను అందిస్తానని చెప్పారు. విద్యార్థిల్లో టాప్ లో వచ్చిన ముగ్గురికి ఆర్థికంగా సహాయం చేస్తామని మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, లయన్స్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి వెల్లడించారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం!

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. నేటితో(గురువారం) ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థ/ల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగీవ్రమైంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు మాత్రమే ఉండగా, వీరిపై పోటీకి ఎవరూ సిద్ధం కాలేదు. దాంతో ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లకు ఎమ్మెల్సీ టికెట్లు కేటాయించగా, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యంలు అభ్యర్థులుగా ఉన్నారు. కాంగ్రెస్, సీపీఐ పొత్తులో భాగంగా ఒక సీటును సీపీఐకి ఇచ్చింది కాంగ్రెస్. రెండు స్థానాలను సీపీఐ అడిగినప్పటికీ ఒక స్థానమే సీపీఐకి కేటాయించింది కాంగ్రెస్. వీరి మధ్య గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పొత్తు కుదిరింది. దాంతో సీపీఐకి ఎమ్మెల్సీ స్థానం కేటాయించక తప్పలేదు. అయితే ఉపసంహరణ గడువు ముగియడంతో అధికారిక ప్రకటన వెలువడింది. ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# నాకు మంత్రి పదవి వస్తే వారికే లాభం

### ::: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్: తనకు మంత్రి పదవి వస్తే పార్టీకి, తెలంగాణ ప్రజలకే లాభమని.. కానీ ఆ పదవి ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ వ్యాఖ్యానించారు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. గురువారం ఆయన అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ స్థానం గెలవాలని తనకు అప్పగిస్తే.. నిద్రహారాలు మాని గెలిపించానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌పై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ.. అసెంబ్లీలో జగదీస్‌రెడ్డి చాలా అతి చేశారన్నారు. మేము ఎవ్వరిని టార్గెట్ చేయం.. తప్పు చేస్తే వదిలి పెట్టం.. ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చైర్‌ను ప్రశ్నించడం సరికాదు. స్పీకర్ కుర్చీని ఎవ్వరు క్వశ్చన్ చేయలేరు. స్పీకర్‌ను అవమానించినందుకే చర్యలు తీసుకున్నాం. ఎథిక్స్ కమిటికి సిఫార్సు చేశాం” అని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు.

# టన్నెల్‌లో రోబో రెస్క్యూకు రూ. 4కోట్లు

### ఆ 40 మీటర్లు అత్యంత ప్రమాదకరం

### అందుకే రోబోల వినియోగం : మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ : ఎస్ఎల్ బీసీ సొరంగంలో ప్రమాదవశాత్తు చిక్కుకుపోయిన కార్మికుల జాడ గుర్తించడానికి రోబో రెస్క్యూ కార్యక్రమాలకు రూ. 4 కోట్ల వ్యయం కానుంది. దానికి సంబంధించిన ఫైల్‌పై మంత్రి ఉత్తమ్ గురువారం సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఈ దురదృష్టకర సంఘటన జరగని పక్షంలో రెండేళ్లలో సొరంగం పూర్తయ్యే దన్నారు. ప్రమాదం జరిగిన దగ్గరనున్న 40 మీటర్లు అత్యంత ప్రమాదకరమని, అందుకే రోబోల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్టు తెలిపారు. టన్నెల్‌లో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. ఏఐ ఆధారిత స్లడ్జ్ రిమూవల్ రోబో మిషనరీ ఇప్పటికే సొరంగంలో పనిచేస్తుండగా, శుక్రవారం మరో రెండు రోబోలు సొరంగం వద్దకు చేరుకోనున్నాయి. ప్రమాదస్థలంలో కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్ల మధ్య 12 మీటర్ల దూరం ఉంది. ఈ ప్రాంతంలోనే ఉన్న టీబీఎం పైకప్పుగా మెటల్ ప్లాట్‌ఫాం ఉంది. దాని కింద హెూలో స్పేస్‌గా ఉన్న ఖాళీ ప్రదేశంలో కార్మికులు ఉండి ఉంటారని భావిస్తున్నారు. టీబీఎం లోపల ఖాళీ ప్రదేశమంతా మట్టి, బురద, శిథిలాలతో కూరుకొని ఉంది. వాటిని పూర్తిగా తొలగిస్తేనే కార్మికుల జాడ తెలిసే అవకాశముంది. డీ2, డీ1 మధ్య కార్మికులు నడిచేందుకు అవకాశమున్నట్టు భావిస్తున్న చోట ట్రెంచ్‌గా తవ్వకాలు జరుపుతున్నారు. గురువారం మధ్యాహ్నం కడావర్ డాగ్స్‌ను మరోసారి టన్నెల్‌లోకి తీసుకెళ్లారు. మట్టి, బురద తొలగించిన ప్రదేశాల్లో మరోసారి అన్వేషణ చేపట్టారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్, కలెక్టర్ బదావత్ సంతోష్ సొరంగం వద్దే ఉండి క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# అంతా ఒకేసారి చేయాలంటే వ్యవస్థ దెబ్బతింటుంది

మాట్లాడరు, మరో మంత్రి బండి సంజయ్ ఒక నిస్సహాయ మంత్రి ’అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. మూడు భాషల విధానాన్ని రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. ‘అసలు హిందీ జాతీయ భాష ఏంటి? మీరు అనుకుంటే సరిపోతుందా? హిందీ అనేది దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష. ఆ తర్వాత అత్యధికమంది మాట్లాడే భాష తెలుగే. మూడో వరుసలో బెంగాల్ భాష ఉంటుంది. మీరు హిందీ మాట్లాడతారు కదా? అందరూ అదే మాట్లాడాలంటే ఎలా?’అని రేవంత్ అన్నారు. ‘గాంధీ కుటుంబంతో సీఎంకు సాన్నిహిత్యం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవం. గాంధీ కుటుంబంతో అందరూ అనుకునేదానికంటే ఎక్కువే సాన్నిహిత్యం ఉంది’ అని తెలిపారు. ‘రూ.7 లక్షల కోట్లు అప్పు ఉన్నప్పుడు ఆ విషయాన్ని ప్రజలకు చెప్పకపోతే ఎలా? పదవుల విషయంలో నేను సమీకరణాలను చూడలేదు, కేవలం నేను ఇచ్చిన మాటనే చేశా. రాజ్యసభ ఎంపీ, ఎమ్మెల్సీ, వివిధ చైర్మన్ పదవులు అన్నీ కూడా పార్టీ కోసం కష్టపడిన వారికే ఇచ్చాను. విజయశాంతి ఎన్నికల్లో పోటీ చేయనన్నారు, ఆమె పార్టీకోసం ఎంతో కాలం కష్టపడి పనిచేశారు అందుకే ఆమెకు ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను ఇక్కడ కులగణన చేశాను మరి ఏపీలో బీజేపీ అధికారంలో ఉంది అక్కడ ఎందుకు చేయడం లేదు? కేసీఆర్ అసెంబ్లీలో జరిగే చర్చలకు కూడా రావాలి. ఓన్‌ట్యాక్స్ రెవెన్యూలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉంది. రాష్ట్రంలో నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. నేను 2029 ఎన్నికలకు వెళ్లేటప్పుడు ప్రజలే ఈ విషయాలన్నీ గమనిస్తారు. చెప్పినవి చేస్తే వాళ్లే మనకు అండగా నిలుస్తారు’అని రేవంత్ చెప్పారు. వచ్చే మే నెలలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## అవసరమైతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతాం: హరీష్

హైదరాబాద్ : స్పీకర్‌ను ‘మీ’ అని సంబోధించడం.. అవమానించడం ఎలా అవుతుంది? అని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అంటున్నారు. గురువారం అసెంబ్లీలో జరిగిన పరిణామాలు.. జగదీష్‌రెడ్డి అంశంపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను జగదీష్‌రెడ్డి అవమానించలేదు. సభ మీ ఒక్కరిది కాదు.. అందరిదీ అన్నారు. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధమేమీ కాదు. అదేం అన్‌పార్లమెంటరీ పదమూ కాదు. కాంగ్రెస్ పార్టీ డిఫెన్స్‌లో పడింది. స్పీకర్‌ను కలిసి రికార్డులు తీయాలని అడిగాం. పదిహేను నిమిషాలు ఎదురు చూసినా.. ఆయన వీడియో రికార్డులు చూపించలేదు. అసలు సభ ఎందుకు వాయిదా వేశారో కూడా తెలియదు. స్పీకర్ గనుక ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే.. అవిశ్వాసం పెట్టడానికైనా మేం సిద్ధం” అని హరీష్‌రావు అన్నారు. సభలో సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ అంటే మాకు అపారమైన గౌరవం ఉంది. కానీ, కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలు విచిత్రంగా ఉన్నాయి అని అన్నారాయన. మరోవైపు.. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్పీకర్ అందరికి సమానం.. అందరి తరఫున సభలో కూర్చున్నారని జగదీష్ రెడ్డి అన్నారు మరి నిన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను ఉద్దేశించి అసభ్యంగా మాట్లాడారు కదా. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.. అందుకే స్పీకర్ కుర్చీతో డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగింది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి

### కేంద్ర మంత్రి జైశంకర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ విజ్ఞప్తి

ఢిల్లీ : తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ మేనరకు వినతి పత్రం అందజేశారు సీఎం రేవంత్. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం రేవంత్ కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు.



## ఈసీఐఎల్ కంపెనీ సిఎండి అనురాగ్ కుమార్ ను కలిసిన ఎంపీ-ఎమ్మెల్యే

కాప్రా వార్త మిర్రర్ మార్చ్13:ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలు,సిఎస్ఆర్ ఫండ్స్ గురించి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి,సిసి కెమెరాలు,అభివృద్ధికి నిధుల పై చర్చ కొనసాగింది.అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు మొదలైన విషయాలు సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,మహేష్ గౌడ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సోలీస్ ఆధ్వర్యంలో గ్లోకోమా అవగాహన ర్యాలీ

కాప్రా వార్త మిర్రర్ మార్చ్13:ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా గ్లకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈసీఐఎల్ చౌరస్తా నుండి రాధికా చౌరస్తా, అంబెడ్కర్ విగ్రహం వరుకు సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం గ్లూకోమా వాక్ నిర్వహించారు. ఇందులో మాజీ కార్పొరేటర్ కుషాయిగూడ లయన్స్ హాస్పిటల్ చైర్మన్ కొత్త రామారావు,సంస్థ డైరెక్టర్ మహేష్, ఎస్సై రవీందర్,పోలీస్ సిబ్బంది,నేత్ర వైద్యులు డాక్టర్ అశోక్, డాక్టర్ సందీప్,హాస్పిటల్ సిబ్బంది యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.డాక్టర్ అశోక్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి అన్ని వయసుల వారికి గ్లకోమా వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు.భారతదేశంలో ప్రతి పదిమందిలో ఒకరు గ్లకోమాతో బాధపడుతున్నా వారిలో అవగాహన లేకపోవడంతో ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తున్నారన్నారు. గ్లకోమాను ప్రారంభదశలో గుర్తించగలిగితే చికిత్స సాధ్యమన్నారు. కంటిలో వచ్చే రోగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సొలిస్ సిబ్బంది సుబ్బారావు,విజయలక్ష్మి,లక్ష్మి నీరజ, సుజిత్,విక్రమ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.వాక్ ను విజయవంతం చేసినందుకు డాక్టర్లుకు సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.



## ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ బుక్ లైక్ పుస్తకాల పంపిణీ

### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సేవలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం చందుపట్ల ,బండ సోమారం, వీరవెల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ మిత్ర కెరియర్ గైడెన్స్ బుక్లెట్ పుస్తకాలను విద్యార్థిని, విద్యార్థులకు అందించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికతో ఉన్నత చదువులు చదవాలని,ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అందజేస్తున్న కెరియర్ గైడెన్స్ బుక్లెట్ పుస్తకాలు అందించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## తెలుగు మాట్లాడే ప్రతి వ్యక్తి మల్లమాంబ రామాయణాన్ని చదివి ఆస్వాదించాలి

### సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కవయిత్రి, మొల్ల మాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు, మల్ల మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి సంస్కృత రామాయణం ఆధారంగా తెలుగులో మొల్లమాంబ రామాయణం రచించారన్నారు. 900 శ్లోకాలతో కూడిన రామాయణ కథనం చాలా స్పష్టంగా ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మలకు సురేష్, కుమ్మరి సంఘం నాయకులు, తాజ్పూర్ గ్రామ ప్రజలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కవిత్రి మొల్ల జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 13:( వార్త మిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కేంద్రంలో తొలి తెలుగు మహిళా కవిత్రి కుమ్మరి మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను స్థానిక కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ అతి పేద కుటుంబంలో పుట్టినటువంటి మహిళ చిన్నతనంలో కవిత్వం మీద ఆసక్తితో కవిత్వాన్ని నేర్చుకొని రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు భాషలోకి అనువదించిన మొదటి మహిళా అని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని వారు అన్నారు. కుమ్మరి కులస్తులకు ప్రభుత్వ నుండి కుండల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ కుమ్మరి కులస్తులకు ఏర్పాటు చేయాలని అధిక ఓటర్లు, జనాభా కలిగినటువంటి నారాయణపురం మండల కేంద్రంలో వారి అన్ని విధాలుగా ఉపాధి కల్పించే స్వయం ఉపాధిగా కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం కవిత్రి మొల్ల జయంతిని అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజయ్య, మాజీ అధ్యక్షులు చిలువేరు అంజయ్య, చిలువేరు వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్,కోశాధికారి చిలువేరు



సైదులు, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి శేఖర్,బొడ్డుపల్లి లోకనాథం, చిలువేరు సాయిబాబా, చిలువేరు బిక్షమయ్య, మాజీ వార్డు సభ్యులు చిలువేరు శంకర్, చిలువేరు కృష్ణ, చిలువేరు సంజీవ, వెంకులు, బిక్షమయ్య, వెంకటేశం, మహిళా అంగన్వాడి ఉద్యోగులు చిలువేరు అరుణ, సునీత, ఆశ వర్కర్ సరిత, బీసీ సంఘం మండల మహిళ ప్రధాన కార్యదర్శి సికిలమెట్ల మాధవి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి:బి ఎల్ఆర్

### జెడ్ సి ని కలిసిన ఎమ్మెల్యే కార్పొరేటర్లు

కాప్రా వార్త మిర్రర్ మార్చ్13:ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,పన్నాల దేవేందర్ రెడ్డి,జేరిపోతున్న ప్రభుదాస్,బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,నాయకులు సాయి జెన్ శేఖర్,ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

### అర్హులైన మీడియా ప్రతినిధులకు ఎంట్రీ పాస్ ఇవ్వాలి

### అసెంబ్లీ కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ లేఖ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,మార్చ్13:తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కొత్త మీడియా కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు.ఈ మేరకు ఆయన గురువారం అసెంబ్లీ కార్యదర్శికి లేఖ రాశారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారినా అసెంబ్లీలో మీడియా కమిటీ మారలేదని, కొత్త కమిటీ వేయకపోవడం, పాత కమిటీ పని చేయకపోవడం వల్ల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చాలా మంది మీడియా ప్రతినిధులకు ఎంట్రీ పాస్ లు లభించడం లేదని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మీడియా కమిటీ చేసిన సిఫారసు మేరకే పాత జాబితా ప్రకారం అసెంబ్లీ ఎంట్రీ పాస్ లు ఇస్తూ ఇతర మీడియాల ప్రతినిధులకు ఇవ్వడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా చాలా కమిటీలు మారలేదని,గత ప్రభుత్వంలో వేసిన పాత కమిటీలే నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు.అసెంబ్లీ మీడియా కమిటీతో పాటు రాష్ట్ర, జిల్లాస్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీలు కూడా మారలేదని అన్నారు.జీవోల సమీక్ష పేరుతో కొత్త కమిటీలు వేయకుండా,కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.అసెంబ్లీ సమావేశాల వార్తలను కవరేజి చేయడానికి అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అసెంబ్లీ పాస్‌లు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.గత సంవత్సరం నుండి అసెంబ్లీలో మీడియా కమిటీ లేదని,పాత కమిటీ ఉంది కానీ అది అమలులో లేదని,ఈ ప్రభుత్వంలో ఏ కమిటీ లేదని, దీనివల్ల జర్నలిస్టులు అసెంబ్లీ పాస్‌లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడడమే కాకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు.కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అసెంబ్లీ సమావేశాలు రెండు సార్లు జరిగాయని,ప్రస్తుతం మూడోసారి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని,ఇప్పటికైనా వెంటనే అసెంబ్లీ మీడియా కమిటీ ఏర్పాటు చేయాలని,లేదా అర్హత ఉన్న అన్ని మీడియా సంస్థల ప్రతినిధులకు అసెంబ్లీ ఎంట్రీ పాస్ లు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.



## మత్స్య కార్మికురాలకు గొడుగు అందజేసిన రాపోలు బిక్షం

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 13:( వార్త మిర్రర్ )

నారాయణపూర్ మండలానికి చెందిన మత్స్య కార్మికురాలైనటువంటి గోరింక సునీత ప్రతిరోజు ఎండను సైతం లెక్కచేయకుండా చాపలను అమ్మి తన కుటుంబాన్ని పోషిస్తుంది గోరింక సునీత కష్టాన్ని చూసి మనసు చెల్లించిపోయి రాపోలు బిక్షం గొడుగును ఇవ్వడం జరిగింది ఆ గొడుగును చూసిన గోరింక సునీత చాలా సంతోషపడ్డారు



## సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో “సిద్ధార్థ ఉత్సవ్ 2025”

### - విద్యతోపాటు వివిధ కళా రంగాల్లో రాణించాలి-కళాశాల చైర్మన్ డా, నాగయ్య



ఇబ్రహీంపట్నం వార్త మిర్రర్ ప్రతినిధి సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఇబ్రహీంపట్నం కళాశాలలో అంగరంగ వైభవంగా నేషనల్ లెవెల్ కల్చరల్ ఫెస్ట్ “సిద్ధార్థ్ ఉత్సవ్ 2025” కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వారి యొక్క కళలను ప్రదర్శించారు. మెహందీ కాంపిటీషన్,రంగోలి కాంపిటీషన్,సోలో డాన్స్, గ్రూప్ డాన్స్, ఫాన్సీ డ్రెస్ లలో వారి ప్రతిభా పాట వాళ్లను ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ విద్యతోపాటు వివిధ కళా రంగాలలో రాణించాలని కోరుకున్నారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ భగత్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బారావు, హెచ్వోడీలు అధ్యాపకులు కన్వీనర్స్ ప్రొఫెసర్ రఘు, ప్రొఫెసర్ కీర్తివర్ధన్, ప్రొఫెసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా 42వ పాఠశాల వార్షికోత్సవం

మిర్యాలగూడ ,మార్చి 13:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామము లోని శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ పాఠశాల వార్షికోత్సవం బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొలిపాక రమాకాంతరావు పాఠశాల వార్షిక నివేదికను చదువుతూ తమ పాఠశాల 42 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు. తమ పాఠశాలలో విశాలమైన క్రీడామైదానం కలిగి ఉండటం పలు క్రీడల్లో శిక్షణ ఇవ్వడం వల్ల, ఈ సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు క్రీడలలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ,జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్నారని అన్నారు . క్రీడలతో పాటు శాస్త్రీయ నృత్యాన్ని, సంగీతంలో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధిస్తామని తెలియజేశారు. వివిధ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన డాన్స్ డ్రామాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె, శారద, ఉపాధ్యాయులు ప్రకాష్ , వెంకట్రావు, యాదగిరిరావు, రామచంద్రరావు, రమేష్, జోజి, భానుమతి తదితరులు పాల్గొన్నారు.



## పరస్పర ఆనందాన్ని పంచే పండగ హెూలీ

### -ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్.

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 13

పరస్పర ఆనందాన్ని పంచే పండుగ హెూలీ అని ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ అన్నారు. ప్రగతి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడిన ముందస్తు హెూలీ పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగ భారతదేశంలో ఎంతో ప్రత్యేకమైనదని, ఇది రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిందని, సాధారణంగా ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారని,హెూలిక దహనంతో చెడ్డదానిపై మంచిదానిది గెలిచినట్లు సూచిస్తుందని, ప్రజలు రంగులు చల్లుకుంటూ పరస్పరం ఆనందాన్ని పంచుకుంటారని, హెూలీ అందరినీ సమానంగా చేసి, విభేదాలను మరిచిపెట్టి కొత్త నడవడికకు నాంది పలుకుతుందని, హెూలీ అంటే సందడి, స్నేహం, ప్రేమ, మరియు బంధాలను మరింత బలపరిచే పండుగ అని అన్నారు. పిల్లలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు... నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్ వార్త మిర్రర్ మార్చి 13.... గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ హెూలీ పండుగ స్నేహం, ఐక్యత హర్షం యొక్క ప్రతీక అని తెలిపారు. ఈ పండుగను భేదాలను మరచిపోయి, ప్రేమతో మరియు ఐక్యతతో జరుపుకోవాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను సురక్షితంగా మరియు ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. నేటి ఆధునిక సమాజంలో ఈ పండుగ మనిషి మనిషి మధ్య ఉన్న దూరాలను తొలగించి స్నేహాన్ని, భక్తిని, ఐక్యతను పెంపొందించే అవకాశం అని అన్నారు. నగరంలో సురక్షితంగా, శుభ్రంగా పండుగ జరుపుకునే విధంగా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తారని పేర్కొన్నారు.పండుగ సందర్భంగా రహదారి భద్రత, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా మరియు మున్సిపల్ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. పర్యావరణానికి హాని లేకుండా సహజ రంగులను ఉపయోగించాలని ఆమె ప్రజలకు సూచించారు. రంగుల పండుగ మీ జీవితాల్లో శాంతి, ఆనందం మరియు సుఖసంతోషాలను నింపాలని డిప్యూటీ మేయర్ ఆకాంక్షించారు.



## మిర్యాలగూడలో ఎస్ఎస్సి పరీక్షలకు 12 కేంద్రాలు...2,750 మంది విద్యార్థులు

### పోలీస్ స్టేషన్ లో ప్రశ్న పత్రాలు

మిర్యాలగూడ, మార్చి 13:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షలకు 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, కస్టోడియన్ గుడిపాటి కోటయ్య తెలిపారు. పది%జూ% పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని%జూ% కేంద్రాలలో పరీక్షలకు హాజరై విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. పకడ్బందీ ఏర్పాటుల నడుమ సీసీ కెమెరాలు నిఘాలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2750 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200 మంది విద్యార్థులు, జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, సెంట్ మేరీ హైస్కూల్లో 240 మంది విద్యార్థులు, భారత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులు, హౌసింగ్ బోర్డ్ కాలనీ చైతన్య హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బకాల్వాడ జడ్పి హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, ఎస్పిఆర్ స్కూల్లో 280 మంది విద్యార్థులు, కాకతీయ స్కూల్లో 240 మంది విద్యార్థులు, కృష్ణవేణి స్కూల్లో 240 మంది విద్యార్థులు, అభ్యాస్ టెక్నో హైస్కూల్లో 280 మంది విద్యార్థులు, కృష్ణ కాలనీ శ్రీచైతన్య స్కూల్లో 280 మంది విద్యార్థులు, శివాని హైస్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు....ఈనెల 21నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షల ప్రశ్నాపత్రాలు గురువారం మిర్యాలగూడ టౌన్ టు పోలీస్ స్టేషన్ లో మండల విద్యాధికారి బాలునాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, కందిమల్ల వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో సిఎస్, డిఓల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు సీల్ చేయడం జరిగిందన్నారు.

## మోటార్ సైకిల్ ఢీ వృద్ధుడి మృతి



మిర్యాలగూడ మార్చి 13:-( వార్త మిర్రర్) నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన మారేపల్లి సైదులు (60) కూలీ పని అతను మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ శివారులోని కెఎస్ఎ ఫంక్షన్ హాల్ నందు బంధువుల వివాహం ఉండగా అట్టి వివాహానికి హాజరై బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు తిరిగి తన గ్రామానికి వెళ్ళుటకు గాను కెఎస్ఎ ఫంక్షన్ హాల్ ముందు గల కోదాడ-జడ్చర్ల రహదారిని దాటుతుండగా అదే సమయంలో తుంగపాడు నుండి మిర్యాలగూడ వైపుకు వెళుతున్న యూనికాన్ మోటార్ సైకిల్ నడుపుతున్న ఎర్రకాల్వతండాకు చెందిన ఆటో ప్రసాద్ తన మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న మారేపల్లి సైదులును ఢీ కొట్టగా తలకు కుడికాలికి గాయాలు కాగా చుట్టుపక్కల వారు అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నలగొండ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా చనిపోయాడనే విషయం మృతుని కుమార్తె సట్టు నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమోర్టమ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



## బొంగు లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 13:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బొంగు లక్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది. వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దూసరి వెంకటేష్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, అంతటి స్వామి గౌడ్, వనవమోని వెంకటేష్ ముదిరాజ్, జక్కలి శ్రీశైలం యాదవ్, చిలువేరు అంజయ్య, రిపోర్టర్ సింగం కృష్ణ, రేవన పెల్లి గోపాల్, అబ్బు, మందుగుల గంగరాజు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత బర్త్ డే వేడుకలు

### మొక్కలు నాటిన టిఆర్ఎస్వి విద్యార్థి నేతలు







సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 13... బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఉదయం కేక్ కటింగ్ చేసి మొక్కలు నాటారు. బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ మార్గదర్శకంలో కవితక్క ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మిలియన్ మార్చ్ నిరాహార దీక్షలు. సకల జనుల సమ్మె. రైలు రోకో. బతుకమ్మ పండుగ. సడక్ బంద్. రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన వ్యక్తి కవితక్క తెలంగాణ ఉద్యమంలో మహిళలను చైతన్య పరుస్తూ ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ను వ్యాపింప చేసిన గొప్ప నాయకురాలు కవిత అన్నా రు. రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత కూడా బంగారు తెలంగాణలో కీలకపాత్ర వహించి తెలంగాణ సమస్యలను పార్లమెంట్లో గొంతు విప్పిన గొప్ప నాయకురాలు. మహిళలకు చట్టసభల్లో ముప్పై మూడు శాతం రిజర్వేషన్ కావాలని ఢిల్లీలో జంతర్ మంతరు వద్ద నిరాహార దీక్ష చేసి మహిళల కోసం ఎన్నో పోరాటాలు చేసి రిజర్వేషన్ సాధించిన గొప్ప నాయకురాలు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో కామరెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చినటువంటి హామీలపైన 14 నెలలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీల హక్కుల కోసం నిలదీయడం జరిగింది తన కార్యాలయంలో బీసీ సంఘాల సమావేశాలు నిర్వహించి. బీసీల కోసం ఇండియా పార్క్ దగ్గర భారీ బహిరంగ సభ నిర్వహించి బీసీలకు చట్ట సభలో మూడు బిల్లు పెట్టాలని విద్యా ఉద్యోగ రాజకీయ లలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేసి కాంగ్రెస్ మెడలు వంచి ఈ రోజు చట్టసభలో విద్యా ఉద్యోగ మరియు రాజకీయ బిల్లు పెడతానని కాంగ్రెస్ కు గత్యంతరం లేక ఒప్పుకోవడం జరిగిందన్నారు. బీసీల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకురాలు కవితక్కగా అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ఏ విధంగా పక్క రాష్ట్రం వాళ్ళుమన నీళ్లు తలలించకపోతున్నారో మన నీళ్లు మన మాట కావాలని పోరాటం చేసిన నాయకులన్నారు. కాంగ్రెస్ మహిళలకు ఇస్తున్నటువంటి హామీల పైన పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించినటువంటి గొప్ప నాయకురాలు కవితక్క అన్నారు. ఈ కార్యక్రమంలో. టిఆర్ఎస్వి నాయకులు పివీ. గౌడ్, నరేష్. శ్రీను నాయక్, అర్జున్. నాగరాజు.నాగేందర్ కోదాటి, బాలెంలా అవినాష్ , శ్రీకాంత్. సందీప్ , ,సాయి గౌడ్ ,పవన్ దేవన్ష్,రాఘవ్,నవీన్. వినోద్. రాకేష్. మురళి. తిరుపతి. అనిత. వినీత.ప్రభాకర్. అనిల్. మిథున. పాలుగొన్నారు.

## తప్పిపోయిన యువకుడు సమాచారం తెలిస్తే వివరాలు ఇవ్వండి



మిర్యాలగూడ మార్చి 13:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ మండలం కిస్టాపుర%శీ% గ్రామములో తాత్కాలికముగా నివాసం ఉంటున్న బుర్రి వినయ్ (23) అను వ్యక్తి ఈ నెల 9న ఒంటి గంటకు బయటకు వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి కిస్టాపుర%శీ%నకు రాకుండా అతని స్వంత ఊరు అయిన దామరచర్ల మండలం తెట్టేకుంట గ్రామంనకు కూడా వెళ్ళకుండా తప్పిపోయాడు. అతని వద్ద గల సెల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ ఉన్నదన్నారు. అప్పటి నుండి తప్పిపోయిన వ్యక్తి గురించి గ్రామములో, చుట్టుప్రక్కల, మిర్యాలగూడ మొత్తం వెతికి వచ్చినా కాని ఆతని జాడ తెలియలేదు. ఎత్తు సుమారు 5'4, చామన చాయా రంగులో ఉన్నాడు. అతని భార్య బుర్రి టీనా రాణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ముమ్మరంగా వెతుకుతూ దర్యాప్తులో ఉందన్నారు. ఎలాంటి ఆచూకీ తెలిసిన వారు 8712670189 %ూ×% మిర్యాలగూడ రూరల్, 87126715151 సీఐ మిర్యాలగూడ రూరల్ సర్కిల్ లకు సమాచారం ఇవ్వాలన్నా రు.

## వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ఇంచార్జ్ గా జరుపుల లక్ష్మి-తిరుపతి:



దేవరకొండ మార్చి 13 వార్త మిర్రర్ :

లవనపర్తి జిల్లా (యువజన కాంగ్రెస్)ఇంచార్జ్ గా జరుపుల లక్ష్మి-తిరుపతి నియామకం ప్రతాప్ నగర్ గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి ని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించడం జరిగింది అని ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించినందున కాంగ్రెస్ పార్టీ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, యూత్ కాంగ్రెస్ ని మరింత భలోపేతం చేయడానికి నా వంతుగా శ్రామిస్తాను.నాపై నమ్మకం తో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ చీబ్ అదేశాలతో వనపర్తి జిల్లా ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది ఖాళీద్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు. నియామకానికి సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిజేస్తున్నట్లు ఆమె తెలిపారు...





## ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించి ,హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలి

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జెసి జె.శ్రీనివాస్

మిర్యాలగూడ మార్చి 13:- (వార్త మిర్రర్) ప్రజలకు లే ఔట్ క్రమబద్ధికరణపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులోజరిగిన అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ గురించి దరఖాస్తు దారులు మున్సిపాలిటీకి వస్తే అవగాహన ఉన్న అధికారిగాని సిబ్బందిని హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు అందించి త్వరగా క్రమబద్ధికరించాలని కోరారు. ఆస్తి, నీటి పన్ను వంద శాతం వసూలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి వార్డులో నీటి సరఫరా, పారిశుధ్య పనులు సంపూర్ణంగా చేయాలని ఫిర్యాదులు రాకుండా చూడాలని వార్డు ఆఫీసర్లను ఆయన కోరారు. రేషన్ షాపుల ద్వారా బియ్యం అందిస్తున్నామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. జిల్లాలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద మార్చి నెల ఒకటో తారీకు నుండి చౌక ధరల దుకానాలకు బియ్యం 50 శాతం మాత్రమే సరఫరా చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజులు మాత్రమే బియ్యం ప్రజలకు అందలేదని ప్రస్తుతం అందిస్తున్నామని ఆయన తెలిపారు. నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో వేసవిలో తాగు నీటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ రోజే అదనపు కలెక్టర్ రావడంతో స్వాగతం పలికారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి.వెంకన్న టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని.

కల్వకుర్తి మార్చ్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి ఈ నెల 19న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 56 శాతానికి పైగా బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేరుస్తూ బడ్జెట్లో చేర్చాలని రాజు నేత ప్రతి సంవత్సరం బీసీలకు కేటాయిస్తున్న 20 వేల కోట్ల బడ్జెట్ను తక్షణమే కేటాయించాలి ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీలకు ఈ ప్రభుత్వం కేటాయించాలి ఈ నెల 18న బీసీల బిల్లును ప్రవేశపెడుతున్నందున సమగ్ర చర్చ జరిపి చట్టం తీసుకొచ్చే రకంగా కృషి చేయాలి.కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం చేయకుండా చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేయాలనీ అదే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉన్న ప్రస్తుత 23 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామన్న హామీని తక్షణమే నెరవేర్చాలన్నారు.అలాగే కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ప్రతి ఏడాది 20వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామన్న హామీని నెరవేర్చాలి ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించాలి. కుల గణనలో జరిగిన తప్పులను వెంటనే తరిదిద్దాలి తద్వారా బీసీల జనాభా కచ్చితంగా తేల్చి రిజర్వేషన్లు కల్పించాలి. బీసీలకు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని రాజు నేత అన్నారు.



## మృతి చెందిన లారీ డ్రైవర్ చాపల శంకర్ యాదవ్ కు ఆర్థిక సహాయం

### - పుల్లెంల లారీ డ్రైవర్స్ యూనియన్ 32000/ ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ చాపల శంకర్ యాదవ్ మృతి చెందడంతో పుల్లెంల లారీ డ్రైవర్స్ యూనియన్ నుంచి చాపల శంకర్ యాదవ్ కుటుంబానికి 32000/వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పుల్లెంల లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ చాపల శంకర్ యాదవ్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. లారీ డ్రైవర్ ల సమస్యలపై ప్రతి విషయంలో చాపల శంకర్ యాదవ్ ముందుండేవాడని తెలిపారు. తన కుటుంబానికి పుల్లెంల లారీ డ్రైవర్ యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల లారీ డ్రైవర్స్ యూనియన్ కమిటీసభ్యులు పాల్గొన్నారు



## నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు సన్మానం.

### - సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 13

శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను హైదరాబాద్ మగ్దూం భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ నాయకులతో కలిసి చౌటుప్పల్ మండలం సిపిఐ కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి నెల్లికంటి సత్యం ను శాలువాతో సన్మానించారు. అనంతరం పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో తేటతెల్లమైందని అన్నారు.



## కవి రచయిత్రి మెల్లమాంభ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ మార్చి 13:-( వార్త మిర్రర్) ప్రముఖ రచయిత్రి కుమ్మరి మొల్లమాంబ 560 వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డుపై కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన కుమ్మర మెల్లమాంభ విగ్రహాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలతో వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా రచయిత్రి మొల్లమాంబ ఆమె రచించిన మొల్ల రామాయణం ఆరోజుల్లో ఎంతో ప్రసిద్ధి చెంది ఆమె మంచి కీర్తి గడించిందన్నారు.మొల్ల తన జీవితాంతం రచించిన కవితలు తెలుగు మాట్లాడే చోట, దేశవ్యాప్తంగా పాడబడతాయన్నారు. వారి సరళత, తీవ్రమైన ఆధ్యాత్మిక ఉత్సాహం గత ఐదు వందల సంవత్సరాలుగా వాటిని ప్రజాదరణ పొందేలా చేశాయన్నారు.వారి జీవన విధానం ఎంతో మందికి ఆదర్శమని వారి కీర్తిని రానున్న తరాలకు తెలియజేయాలన్నారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, కాంగ్రెస్ మైనారిటీ సెల్, ఎంపిటీసీ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, ఎన్ఎస్ఐయు జిల్లా అధ్యక్షులు ఎంఎసలీం, ఎంఎ. ఆరిఫ్, షేక్ అబ్దుల్లా, బిఎల్ఆర్ బ్రదర్స్, కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు-సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ రాకల శ్రీనివాస్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హెూలీ పండుగ స్నేహం, ఐక్యత యొక్క ప్రతీక అని తెలిపారు. కక్షలు మర్చిపోయి ప్రేమతో ఐక్యతతో పోవాలని ప్రజలను కోరారు. హెూలీ పండుగను సురక్షితంగా ఆనందంగా జరుపుకోవాలని నేటి ఆధునిక సమాజంలో ఈ పండుగ మనిషి మనిషి మధ్య ఉన్న దూరాలను తొలగించి. స్నేహాన్ని, భక్తిని, ఐక్యతను పెంపొందించుకోవాలని అన్నారు



## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 13

చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలోని 17,18 వ వార్డుల్లో ఏర్పడ్డ నీటి ఎద్దడిని తీర్చాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగినది. 17,18 వార్డులో వారం రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, దీనివల్ల నీరు సరిపోవటం లేదని, టాంకర్లను పెంచి మరింత నీటి సరఫరా చేయాలని విన్నవించగా, మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసోజు యాదయ్య చారి, పబ్బు రవీందర్ గౌడ్ ,కొండే నరసింహ, మెట్టు రామచంద్రారెడ్డి, సామ జైపాల్ రెడ్డి, చీరిక దామోదర్ రెడ్డి, పబ్బు వినోద్ గౌడ్, సప్పిడి హరీష్ రెడ్డి, కరెంటోతు సోను నాయక్, నర్సం శెట్టి రామకృష్ణ, సుభాష్, కొల్లి రామారావు, కృష్ణ, సప్పిడి వజ్రమ్మ, కురుమిద్దె నవ్య, మాధవుని వజ్రమ్మ, సబితా, జ్యోతి సరిత తదితరాల కాలనీవాసులు పాల్గొనడం జరిగినది .

## వసుంధర ల్యాబ్,ఫోటో స్టూడియోలో దొంగతనం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 13

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వసుంధర ల్యాబ్,ఫోటో స్టూడియోలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షాపులోకి చొరబడి ఒక కెమెరా,ఒక ఫ్లష్,1500 రూపాయలను దొంగతనం చేయడం జరిగింది. షాప్ నిర్వాహకులు చింతల గణేష్ మాట్లాడుతూ రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసివేసి ఇంటికి వెళ్లారు. రోజు మాదిరిగానే ఉదయం షాప్ కు వెళ్లి చూడగా షాప్ తాళాలు పగలగొట్టి అందులో 20వేల రూపాయల గల కెమెరా, కెమెరా ఫ్లాష్,1500 రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు షాప్ యాజమాని చింతల గణేష్ స్థానిక స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ వేటు పై నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు

వార్తా మిర్రర్ మోత్కూర్ మార్చ్ 13 యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నీ అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం కు నిరసనగా ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేయటం జరిగింది .తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి న మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే ను ఈ అసెంబ్లీ సమావేశాలు అయిపోయేంతవరకు సస్పెండ్ చేయడానికి మోత్కూర్ మండలం బి ఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు ఈ ప్రభుత్వం బి ఆర్ ఎస్ ఎమ్ ఎల్ ఏ ల గొంతు వినిపించకుండా చేయటాన్ని మానుకోవాలని హి తకు పలికారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను. అడ్డగూడూరు అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ యాకోబు రెడ్డి గజ్జి మల్లేష్ సత్యం గౌడ్ దాసరి తిరుమలేష్ రాంపాక నాగయ్య కొండ సోమల్లు బి ఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి :బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు నాగారం ప్రశాంత్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 13...తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో చేర్చినట్లుగా నిధులను కేటాయించాలని సూచించారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగరం ప్రశాంత్ మాట్లాడుతూ గడిచిన 15 నెలలుగా విద్యా రంగానికి నిధులు లేకపోవడంతో నాసిరకం భోజనాల వలన గురుకులాల్లో చదువుతున్న 58 మంది విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులని ఎవరెస్టు శిఖరం ఎక్కిస్తే, రేవంత్ రెడ్డి పాలనలో విద్యార్థులను పాడెలు ఎక్కిస్తున్నారని దుయ్యబట్టారు.గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 50 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగు లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ. ఎనిమిది వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ. వెయ్యి కోట్లు, రాష్ట్రంలోని ఇతర యూనివర్సిటీలకు అదనంగా రూ. వంద కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా రంగానికి పొరుగు రాష్ట్రాలైన బీహార్లో 21.4 శాతం నిధులు, ఢిల్లీలో 21.57 శాతం నిధులు కేటాయిసే,




తెలంగాణలో మాతం కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతుందని, ఆయన ఢిల్లీలోనే ఉండడం మంచిదని అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక ఢిల్లీకి దాసుడా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవం

### ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జెండా ఎగురవేసిన దళ్ నేతలు

దేవరకొండ మార్చి 13 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో బాబా సాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం తాలూకా కన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, దేవరకొండ స్థానిక సంఘం కార్యాలయం ముందు ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత డా. బుర్రి వెంకన్న జండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దళ్ నేత డా. బుర్ర వెంకన్న మాట్లాడుతూ భారతదేశంలో భారత ప్రజలకు, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి దళిత బహుజన ప్రజలకు సంపూర్ణంగా అందడం కోసం ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగడం కోసం, కుల వ్యవస్థ మత వ్యవస్థ వెట్టిచాకిరి అంటరానితనం బాల్యవివాహాలు నిర్మించడం కోసం, ప్రజల్లో శాస్త్రీయ భావాలను పెంపొందించి సమాజంలో ఉన్నత చదువులు చదివి విజ్ఞానవంతులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగడం కోసం పనిచేసే సామాజిక స్వతంత్ర సామాజిక ఉద్యమమే ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అన్నారు యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అన్నారు , చదువులే మన నుదుటి రాతను మారుస్తుంది అన్న అంబేద్కర్ ఆకాంక్షలు కలల్ని యువతీ యువకులు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది , అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్



దళ్ ఉద్యమం ద్వారా హక్కులు పొందడం కోసం సామాజిక పోరాటానికి సంసిద్ధులు కావాలన్నారు, దళితుల పైన దళిత మహిళలు పైన జరుగుతున్న దాడులను అంతమొందించాలన్నారు, జిల్లా అధ్యక్షుడు దళిత రత్నమద్దిమడుగు బిక్షపతి డివిజన్ న్యాయసలదారు డు నక్క వెంకటేష్ న్యాయవాది. మహిళ ఉపాధ్యక్షురాలు శోభారాణి. కొండ లలిత జిల్లా కార్యదర్శి.అందుగులగిరి. మానే ప్రవీణ్ డివిజన్ కార్యదర్శి ఊరే సురేష్ ఖండెల వెంకన్న డి.ఎస్.పి డివిజన్ ఇంచార్జ్ పెరిక వెంకటేశ్వర్లు. డీఎస్పీ స్టూడెంట్ ఆర్గనైజేషన్. సురేష్ . ఇరిగి లింగయ్య.వస్కుల అనిల్ కుమార్ కూర దేవేందర్ పంది వెంకన్న కాజా మియా. తదితర సభ్యులు పాల్గొన్నారు.

## యువత,విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కొండ మల్లేపల్లి మార్చి 13 వార్త మిర్రర్ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న షహిద్ భగత్ సింగ్ స్మరక యువజన ఉత్సవాల పోస్టర్ ను ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలునిచ్చారు. డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం కృషి చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. నేటి యువత లో కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణర్పణ చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి తో యువజన ఉత్సవాలను నిర్వహించడం ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ సంఘాలు “సే నో టూ డ్రగ్స్” నినాదంతో క్యాంపెయిన్ నిర్వహిస్తుండటం జరుగుతుంది. సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ తెల్లదొరలు భారత దేశ ఖనిజాలు, సంపదను దోపిడి చేస్తుంటే దానికి వ్యతిరేకంగా మొదటి సారిగా పోరాడిన వ్యక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ముఖ్యంగా భారత దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారు భారతదేశ సంపద దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి దక్కాలని బ్రిటిష్ వారి దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసినారు. కాబట్టి ప్రతి ఒక్కరికి దేశ సంపద అందాలి అంటే యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ పాలకుల మీద తిరగబడ్డ వలసిన అవసరం ఉంది. నేటి యువతకు నేటి విద్యార్థులకు అతను దిక్సూచి అని కొనియాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వీరుడుగా మాత్రమే అందరికి తెలుసు కానీ నీ అతనొక అధ్యయనశీలి,అతను ఒక రచయిత, ఆయన రాసిన రచనలు వ్యాసాలు చూస్తే అప్పటికి భారతానికే కాకుండా ఇప్పుడు మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన వ్యాసాలలో ఒక దిశానిర్దేశం దొరుకుతుంది




అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ అతను జైలు నుండి, పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశం, దేశం పట్ల రాజకీయాల పట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. కాబట్టి విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ స్ఫూర్తి తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ కొండమల్లేపల్లి మండల కమిటీ నాయకులూ జొన్నలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్,సాయి రామ్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి.

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 13 చౌటుప్పల మండలంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బరాజు గౌడ్ అన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ కాలనీ, లింగోజిగూడెం,అంకిరెడ్డి గూడెం,పంతంగి, ఆరెగూడెం,కుంట్ల గూడెం,నేలపట్ల గ్రామాలలో 100 కెవిఏ 10 ట్రాన్స్ఫార్మర్లను నూతనంగా ఏర్పాటు చేసిన ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే తెలంగాణలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్కతో మాట్లాడి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ ఇతర సమస్యల పరిష్కారం చూపడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది, మండలంలోని కాట్రేవు , ధర్మాజీగూడెం, మసీదు గూడెం, లింగోటం, గుండ్లబావి గ్రామాలలో కూడా బిగించడం జరుగుతుందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు,ముందస్తుగా వేసవికాలం దృష్ట్యా రైతులు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గా రాజశేఖర్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షులు సురవి నరసింహ గౌడ్,విద్యుత్ శాఖ డి ఈ మల్లికార్జున్,ఏడిఈ పద్మ, ఏఈ సతీష్ , నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య గారు గుండు మల్లయ్య గౌడ్ గారు, మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, రామలయ గుడిచైర్మన్ మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, బండమీది



మల్లేశం, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, మాజీ సర్పంచ్లుజాల మల్లేష్ ఉదరి నరసింహ, ముద్ధం సుమిత్ర సత్తయ్య, దేప రాజు, గోపన్న మహేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య, సామ వెంకటరెడ్డి, పాలమాకుల నరసింహ, గుండు లక్ష్మణ్, బోయ అంబేద్కర్, గోషిక నరసింహ, గోషికా రవి, చిరిక అంజిరెడ్డి, పాక చిరంజీవి తూర్పుంటి రవి, బోయ వెంకట్, బద్దం నరేష్, కొంతం వెంకట్ రెడ్డి,, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నగేష్, బండమీది వెంకటేశం, గుండు వెంకటేశం,చెరుకు లింగస్వామి గౌడ్ ,తూర్పునూరి రవి, కంచర కుంట్ల రామ్ రెడ్డి, ఎరుకల సాయి, చౌట లింగస్వామి, పాలమాకుల యాదయ్య, గుండు నరసింహ, బోయ యాదయ్య, బోయ ఆనందు, బాత రాజు యాదయ్య , వెల్గ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు....